క్లుప్తంగా

బస్సుల్లేక ఇక్కట్లు



బస్టాండ్‌లో నిరీక్షిస్తున్న ప్రజలు

జగిత్యాల: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బస్సులన్నీ వివిధ ప్రాంతాలకు వెళ్లడంతో ప్రజలు బస్సుల కోసం వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. కోరుట్ల, భైంసా, ఆర్మూర్‌లో సీఎం సభలుండడంతో.. బస్సులు సమయానికి రాక ప్రజలు నానా తంటాలు పడ్డారు. గంటల తరబడి బస్టాండ్‌లో నిరీక్షించారు.

మాజీ సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి

రాయికల్: మాజీ సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచులకు ప్రతినెల రూ.10 వేల పెన్షన్, హెల్త్ కార్డులు, ఉచిత బస్ సౌకర్యం కల్పించేలా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని కోరారు.

పాఠశాలలకు సెలవు వ్యవహారంపై విచారణ జరపాలి

మెట్‌పల్లి: ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించిన వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సెలవు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, దుర్గం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ దేవి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

రాయికల్: మైతాపూర్ గ్రామంలోని కనకదుర్గ దేవి ఆలయంలో శుక్రవారం అర్చకుడు మునుగోటి రమేశ్‌శర్మ ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. సభ్యులు రాజు, రఘుపతి, మహేశ్, భూమేశ్, గంగరాజం, మల్లన్న, జైపాల్ పాల్గొన్నారు.

ఆచార్య దేవోభవ పురస్కార గ్రహీతలకు సన్మానం



మహర్షి దంపతులను సత్కరిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: విద్యారంగంలో చేసిన కృషికి గాను పట్టణానికి చెందిన నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ వ్యవస్థాపకుడు వేముల మహర్షి, వాణి దంపతులకు రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో లీడ్ ఇండియా, టీ సంస్థలు ‘ఆచార్య దేవోభవ’ పురస్కారాన్ని అందించిన సంగతి తెలిసిందే. వీరిని శుక్రవారం మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన పలువురు కలిసి అభినందించి సన్మానించారు. మగ్గిడి నర్సయ్య, అనిల్‌కుమార్, బంటు స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా రక్త పరీక్షలు

మెట్‌పల్లిరూరల్: సత్తక్కపల్లిలో ఉచితంగా బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయగా.. విశేష స్పందన లభించింది. గ్రామస్తుల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలు చేసి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఆర్గనైజర్ మర్రిపెల్లి మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీపీఆర్ టీకాలు వేయించాలి

జగిత్యాల: పీపీఆర్ టీకాలు ప్రతి ఒక్కరూ వేయించాలని వెటర్నరీ సర్జన్ హిమజ, లైవ్ స్టాక్ ఆఫీసర్ పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం లక్ష్మీపూర్ గ్రామంలో పీపీఆర్ టీకాలను గొర్రెలు, మేకలకు వేశారు. సీజనల్ రోగాలైన పుర్రరోగం, దొబ్బరోగం వస్తుంటాయని, టీకాలు వేయించాలన్నారు. శుక్రవారం 4,733 టీకాలు వేసినట్లు తెలిపారు. రాజేశ్, రాజు, అనిత పాల్గొన్నారు.

ప్రశాంతంగా విద్యాసాధన సర్వే





కథలాపూర్‌లో సర్వే పరీక్షను పరిశీలిస్తున్న ఎంఈవో ఆనందరావు, సీఆర్‌పీ గణేశ్, రేగుంట ప్రాథమిక పాఠశాలలో..

కథలాపూర్: మండలంలోని 21 పాఠశాలల్లో 34 తరగతులకు నిర్వహించిన రాష్ట్ర విద్యాసాధన సర్వే శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. ప్రతిష్టాత్మకమైన సర్వేను విద్యాశాఖ సజావుగా నిర్వహించేందుకు మూడు రోజులుగా కసరత్తు చేశారు. ఆయా పాఠశాలల్లో మూడు, ఆరు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు సర్వే పరీక్ష నిర్వహించారు. సర్వే పరీక్షలకు డిగ్రీ విద్యార్థులను ఫీల్డ్ ఇన్విజిలేటర్లుగా నియమించారు. ఆయా పాఠశాలలను ఎంఈవో ఆనందరావు పర్యవేక్షించారు.

విద్యార్థులకు అభ్యాసన సామర్థ్య పరీక్షలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌తో పాటు రేగుంట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలను గుర్తించేందుకు శుక్రవారం పరీక్షలు(సర్వే) నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎడ్యుకేషనల్ అసెస్‌మెంట్ సర్వే(ఎస్ఈఏఎస్) ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షలకు 3, 6, 9 తరగతులకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు బ్లాక్ లెవల్ అధికారి, చిట్టాపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పిన్నంశెట్టి శ్రీనివాస్ ఇన్విజిలేటర్‌గా వ్యవహరించారు.

కోనాపూర్‌లో..

సారంగాపూర్: కోనాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు, పదోతరగతి విద్యార్థుల సామర్థ్యంపై శుక్రవారం బీఈడీ విద్యార్థులు సర్వే నిర్వహించారు. స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే కార్యక్రమంలో వారికి సబ్జెక్టుల్లో ఉన్న సామర్థ్యంపై పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎం జానకి, బీఈడీ విద్యార్థులు వినీల, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వంద రెట్లు అభివృద్ధి చేశా



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: జగిత్యాల నియోజకవర్గాన్ని గతంలో కంటే వంద రెట్లు అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 41వ వార్డులో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

జిల్లా ఏర్పాటుతోనే జిల్లా న్యాయస్థానం

జిల్లా ఏర్పాటుతోనే జిల్లా న్యాయస్థానం ఏర్పడిందని, దీంతో సత్వర న్యాయం లభిస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాలకు చెందిన యువ న్యాయవాదులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జిల్లా ఏర్పడడంతో జిల్లా కోర్టు, ఫోక్స్ కోర్టుతో పాటు ఏడు కోర్టులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. మహేందర్, న్యాయవాదులు ప్రవీణ్, రాజేందర్, దత్తు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అధికారులు, పోతారంలో రైతులతో సమావేశం

మల్యాల: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డుతోపాటు సర్వాపూర్, బల్వంతాపూర్, మల్యాల అడ్డరోడ్డులో మల్యాల ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఏడీఎం చంద్రప్రకాశ్ ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు. మార్కెట్ కార్యదర్శి వరలక్ష్మీ, సూపర్‌వైజర్ శ్రీదేవి, అశోక్‌కుమార్, ఏవో చంద్రదీపక్, ప్యాక్స్ సీఈవో మిట్టపల్లి గోవర్ధన్, సిబ్బంది సురేశ్, శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆధునిక వంగడాలపై దృష్టి సారించాలి

సారంగాపూర్: ఆధునిక వ్యవసాయ వంగడాలపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు రైతులకు సూచించారు. పోతారం గ్రామంలో తక్కువ సమయంలో అధిక దిగుబడులిచ్చే సన్న రకం ధాన్యం వంగడాలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని ఒకసారి రైతులు సాగు చేస్తే ఫలితాలు కనిపిస్తాయన్నారు. సన్నరకం వరి ధాన్యానికి అత్యధిక ధర పలుకుతోందన్నారు. కొక్కు ఉపేందర్, మల్యాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

మేడిపల్లి: భీమారం మండలం గోవిందారం గ్రామంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించాయి. హరిచరణ్‌రావు, పద్మయ్య, సత్తిరెడ్డి, నెల్లుట్ల పూర్ణిమప్రభాకర్, మకిలి దాసు, చెన్నమనేని అజిత్‌రావు, దేశవేని కృష్ణ, దిలీప్‌రావు, సురేందర్ రావు, గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార వాహనాలకు పూజలు



కొల్వాయిలో ప్రచార వాహనాలకు పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. కొల్వాయి గ్రామంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రచార వాహనాలకు కార్యకర్తలు పూజలు నిర్వహించారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి



వీరాపూర్‌లో ప్రచారం చేస్తున్న బోగ శ్రావణి



రథానికి పూజ చేస్తున్న నాయకులు

రాయికల్: మోదీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీజేపీ అభ్యర్థి బోగ శ్రావణి అన్నారు. శుక్రవారం ఆలూరు, వీరాపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించగా.. సుమారు 20 మంది యువకులు బీజేపీలో చేరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, సీఎం వల్ల ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేని వేణు, నాయకులు ఆకుల మహేశ్, ముత్యంరెడ్డి, రాజశేఖరరెడ్డి, శ్రీరాంనగర్, తిరుపతిగౌడ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బీజేపీ ప్రచార రథానికి పూజ

ఇబ్రహీంపట్నం: కోరుట్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ప్రచార రథానికి అమ్మక్కపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం మండల ఇన్‌చార్జి సదాశివ్, మాజీ జెడ్పీటీసీ సునీత, మండల అధ్యక్షుడు ప్రత్యేక పూజలు చేసి ప్రచార రథాన్ని ప్రారంభించారు. దళిత మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, నాయకులు తీగల శ్రీధర్ రెడ్డి, బాయి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



పెగడపల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పెగడపల్లి: మంత్రి ఈశ్వర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేయడంపై మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కేసీఆర్, ఈశ్వర్ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లారెడ్డి, వెంకన్న, నాయకులు సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, కరుణాకర్‌రావు, భాస్కర్‌రెడ్డి, ఆనందం, గంగాధర్, రాజిరెడ్డి, స్వామి, నరేందర్‌రెడ్డి, వేణుగోపాల్, అంజి, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రవీన్‌రావు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకవైపు సతి.. మరోవైపు పతి..

జంగ్ తెలంగాణ



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



ప్రచారం చేస్తున్న రాధిక

జగిత్యాల: మరోసారి అవకాశమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్యే సతీమణి రాధిక జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, రోడ్ల అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి



జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న రామాజీపేట యువకులు

• ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్: కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాజీపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజిరెడ్డి, రైతుబంధు కన్వీనర్ రవి ఆధ్వర్యంలో మహిళలు, కార్యకర్తలు పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు రవీందర్ రావు, బ్లాక్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, సుధీర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

జగిత్యాల: కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆరాధ్య దైవం శ్రీరామచంద్రమూర్తి అని, ఈనెల 7న నామినేషన్ వేస్తానని, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయలక్ష్మీ, గిరి నాగభూషణం, శంకర్, జగదీశ్ పాల్గొన్నారు.

చిన్నారి విరాళం

జగిత్యాలరూరల్: కన్నాపూర్ గ్రామానికి చెందిన పొట్టవత్తిని సతీశ్–శారద కూతురు శాన్వి తన కిడ్డీ బ్యాంక్‌లో దాచుకున్న రూ.5,077 శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఎన్నికల ఖర్చు నిమిత్తం విరాళం అందజేశారు.

సీఎం సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



మల్లాపూర్: సభకు వెళ్తున్న నాయకులు

మల్లాపూర్: కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాద బహిరంగ సభకు శుక్రవారం బీఆర్‌ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోంచి సుమారు 200 బస్సుల్లో 10వేల మంది వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరోజన, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మండల అధ్యక్షుడు కోమ్ముల జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్లు వేంపేట నర్సారెడ్డి, బద్దం అంజిరెడ్డి, నేరేళ్ల మోహన్‌రెడ్డి, తక్కల్ల నరేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, క్యాతం జీవన్‌రెడ్డి, ఎల్కా కమలాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి మండలం నుంచి..

మెట్‌పల్లిరూరల్: మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు కేసీఆర్ సభకు పెద్దఎత్తున తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో మహిళలు, బీఆర్‌ఎస్ నాయకులు వెళ్లారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు



ఖుత్బుద్దీన్‌కు కండువా వేస్తున్న కేసీఆర్

మెట్‌పల్లి: పట్టణానికి చెందిన మర్కజీ ఇంతేజామి కమిటీ అధ్యక్షుడు ఖుత్బుద్దీన్‌తో పాటు నాయకుడు జావీద్ తదితరులు శుక్రవారం కోరుట్ల పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఖుత్బుద్దీన్ గతంలో కాంగ్రెస్‌లో పట్టణాధ్యక్షుడిగా వ్యవహరించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రాయికల్: ఉప్పుమడుగు, కుమ్మరిపల్లి గ్రామాల్లోని మహిళ పోలింగ్ స్టేషన్, మోడల్ పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆరు గ్యారంటీలకు మంచి స్పందన




దోమలకుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

పెగడపల్లి: కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ప్రజల్లో మంచి స్పందన వస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కఠారీ చంద్రశేఖర్‌రావు అన్నారు. దోమలకుంట గ్రామంలో ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్‌కు మద్దతుగా శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నంచర్ల మాజీ విండో చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీనివాస్, లక్ష్మీరాజం, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

సారంగాపూర్: గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం ఇంటింటా నిర్వహిస్తూ చేతు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల్లో ఇంటింటా తిరిగారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే లబ్ధి



ధరూర్‌లో ప్రచారం చేస్తున్న విజయలక్ష్మీ

జగిత్యాలరూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం ధరూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ శీలం మల్లేశం పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డిని గెలిపించాలి

రాయికల్: జగిత్యాల ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం రాయికల్ పట్టణంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు మున్ను, మ్యాకల రమేశ్, సిర్ప సంతోష్, పొన్నం శ్రీకాంత్, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, షాకీర్, శ్రీపతిరెడ్డి పాల్గొన్నారు.

మల్యాలలో కాంగ్రెస్ ప్రచారం



మల్యాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

మల్యాల: మండల కేంద్రంలో చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యంకు మద్దతుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు గడప గపడకు ప్రచారం నిర్వహించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, పట్టణ యూత్ అధ్యక్షుడు కటుకం వినయ్, ఇమామ్, నక్క అనిల్, శేషి, మారుతి, కట్కూరి ప్రశాంత్, నలువాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మెట్‌పల్లి: పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల అంజనేయులు కోరారు. పట్టణంలోని వేంపేట రోడ్‌లో శుక్రవారం శిబిరం నిర్వహించి 90మందికి పరీక్షలు చేశారు. ఇల్లెందుల శ్రీధర్, తిరుమలాచారి, కోట విజయ్‌కుమార్, సంకు అశోక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల అందజేత



క్రీడాకారులకు దుస్తులు అందజేసిన వేణుగోపాల్‌రెడ్డి

జగిత్యాల: హైదరాబాద్‌లో 4, 5 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పాల్గొననున్నారు. వారికి జగిత్యాలకు చెందిన డాక్టర్ వేణుగోపాల్ క్రీడా దుస్తులు అందజేశారు. పీఈటీలు విశ్వప్రసాద్, నిరంజన్, రవికుమార్, కృష్ణప్రసాద్, అజయ్‌బాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



మల్లాపూర్: వేంపల్లిలో శుక్రవారం అనారోగ్యంతో గుమ్ముల ఎర్రన్న (70) అనే వృద్ధుడు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ బిట్ల సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, ఉప సర్పంచ్ వెల్మల రాజనర్సయ్యతో పాటు వార్డు సభ్యురాలు మనస్విని, నాయకులు బిట్ల నరేష్, గుగ్లావత్ రాజేందర్, గంగాధర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంచాయతీ నిధుల్లోంచి దహన సంస్కారాలకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. వారు మాట్లాడుతూ.. పంచాయతీ పాలకవర్గ తీర్మానం ప్రకారం గ్రామంలో ఎవరు మృతిచెందిన దహన సంస్కారాలకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.